# మల్లయుద్ధం

పండుగ సంక్రాంతితో పల్లె అంతా కలకల్లాడుతూ వుంది. అందులో ముఖ్యంగా కోదండయ్యగారి యిల్లు. ఆ పల్లెలో కల్లా ఒక్కటే పెంకుటిల్లు. అదే కోదండయ్యగారిది. చూడ ముచ్చటగా వుంటుంది. ఇంటిచుట్టూ ఆవరణ. ఆవరణలో పూలమొక్కలు, బీరపాదు, పొట్లపాదు, ఒక కొబ్బరి. అన్నిరకాల మొక్కలూ ఎంచక్కా పెరిగివున్నాయి.

ఇంటికి సున్నం వేయించారు. గుమ్మాలకు రంగులు పూసి చుక్కలు పెట్టారు. మామిడి తోరణాలు కట్టేరు. ముంగిలంతా పూర్తిగా పేడ అలికి ముగ్గులు పెట్టారు. అవే సంక్రాంతి ముగ్గులు. అందరూ - చిన్నా పెద్దా - యింటిల్లిపాదీ కొత్తబట్టలు కొనుక్కున్నారు.

నిష్టల సావిత్రి
(వయస్సు 18 సం॥ లు.)

ఇంటికి కావలసిన దినుసులన్నీ యింట్లో చేరాయి. పెద్దకూతురు కామాక్షీ, అల్లుడూ రావటంతో యింటికి పూర్తి కళా కాంతులు వచ్చేయి.

“నాన్నా! అక్కా బావా వొచ్చారు” అని చిన్నపిల్ల అనేసరికల్లా చివాలున లేచి వీధిలోకి వెళ్ళాడు కోదండయ్య. కూతుర్నీ అల్లుడినీ లోపలకు పంపించి బండిలో సామానంతా జాగ్రత్తగా యింట్లో పెట్టించాడు.

“ఏం నాయనా! అమ్మా నాన్నా కులాసాగా వున్నారా?” అంటూ యోగక్షేమాలు విచారించింది కోదండయ్యగారి భార్య. అల్లుడు ఆవిడ ప్రశ్నలకు సరిగా జవాబిచ్చాడు. ఆ తరవాత [illegible]రితో అన్నదామె!



భుక్తాయాసం, వి. లక్ష్మి. 14 సం. న్యూఢిల్లీ

"ఏమే అమ్మడూ! వేగం ఆ రైలుబట్టలు మార్చుకుని స్నానం చెయ్యండి. పెరట్లో అప్పిగదున్నాడు వాణ్ని నీళ్లు తోడించమని చెప్పు."

"అక్కా! నా గాజులు చూడక్కా బావున్నాయా?" అంటూ ప్రక్కన చేరింది కామాక్షి చిన్న చెల్లెలు శాంత.

"చూడక్కా! నా చొక్కా ఎంత బావుందో!" అంటూ పోటీగా పరిగెత్తాడు గోపి.

"ఇద్దరివీ బాగున్నాయర్రా బాబూ! ఈ బిస్కట్ల పొట్లం తీసుకుపోయి ఆడుకోండి" అంటూ ఓ చిన్న పొట్లం వాళ్ళ చేతిలో పెట్టింది కామాక్షి. ఇద్దరూ తుర్రుమని వీధిలోకి పారిపోయారు. ఆతరవాత కోదండయ్యగారూ అల్లుడూ కొంతసేపు ఏవో పంటలగురించీ పాడిగురించీ మాట్లాడుకున్నారు. "ఊళ్ళో ఎరిగున్నవాళ్లు కూడా అల్లుణ్ని చూడ్డానికి వచ్చారు. వాళ్లందర్నీ సాగనంపి అల్లుడు స్నానంచేసివచ్చేసరికి బాగా పొద్దెక్కిపోయింది. అందరూ సరదాగా భోజనాలు ముగించారు. సాయంత్రం చల్లగాలికి కోదండయ్యగారూ అల్లుడూ పొలాల గట్ల మీదికి షికారు వెళ్లారు. తెల్లవారితే భోగిపండుగ.

రైతులంతా చెరుకుగడలు అరటి గెలలూ రేగుపళ్ళూ తెచ్చి కోదండయ్యగారి కిచ్చారు. ఈ సంభారమంతా బండీలో వేయించుకుని అల్లుడూ మామా సాయంత్రానికి యిల్లు చేరుకున్నారు. కామాక్షీ, తల్లీ మర్నాటికి శనగలు నానవేసి వుంచారు. అక్కడితో మర్నాటికి కావలసిన ప్రయత్నాలన్నీ పూర్తయ్యాయి.



బంతి లేదే —పి. నాగేశ్వరరావు, ఒంగోలు.

రాత్రి భోజనాలదగ్గిర కోదండయ్యగారు అల్లుడితో అన్నారు:-

"ఊళ్ళో దొంగ లెక్కువగా తిరుగుతున్నారనీ, జాగ్రత్తగా మెలకువగా వుండకపోతే తలుపులు త్రవ్వి పారేస్తారనీను!" కాని అల్లుడు మాత్రం పిసరంతయినా జంకలేదు. పైగా మామగారికి సలహా యిచ్చాడు.

"ఎందుకండీ! ఏం భయంలేదు - మీరు పెరటి వరండాలో పడుకోండి. నేను వీధి వరండాలో పడుకుంటాను. మిగిలినవాళ్లంతా యింట్లో పడుకుంటారు. ఆవరణలో ఎవడైనా అడుగుపెట్టాడంటే వాడి పాపం పండిందన్నమాటే!" అన్నాడు.

## మల్లయుద్ధం

కోదండయ్యగారికి యీ సలహా బాగా నచ్చింది. అల్లుడు నిజంగా అంతపనీ చెయ్యడానికి సమర్థుడే.

బాగా కసరత్ చేసినందువల్ల కండలు తిరిగి దుండులా వున్నాడు. పట్టుమని పాతికమందిని ఒక్క పెట్టున కొట్టగలడు.

గారికికూడా వయసు మీరినప్పటికీ దారుఢ్యంమాత్రం తగ్గలేదు. అల్లుడంతటి బలశాలి కాకపోయినా కోదండయ్యా అంతో యింతో నలుగురి మను


# మీ ఇంటికొక రేడియో అత్యావసరము...



విద్యా, వినోద, సమాచారముల నిచ్చుటకు

ప్రస్తుతము భారతదేశమంతటా రేడియోసెట్లు వార్తావ్యాప్తికి, జ్ఞానాభివృద్ధికి, సాంస్కృతి సామరస్యతలకు తోడ్పడి లకలాది గృహములలో మనోరంజకమగు వినోద మొసగుచున్నవి.
మీకే రేడియో యున్నచో ప్రపంచమే మీ కందుబాటులో యున్నదనుకోండి!
మీ బ్యాటరి సెట్టుకు సరియైన "ఎవరెడి" బ్యాటరీకొరకు మీ రేడియో డీలరు నడగండి. భారతదేశములో బ్రాడ్‌కాస్టింగ్ ప్రారంభింపబడి నప్పటినుండి "ఎవరెడీ" రేడియో బ్యాటరీలు తక్కువ ఖర్చుతో, నమ్మకముగా, దీర్ఘకాలము పనిచేసి రేడియో గలవారికి వీనులవిందొనరించినవి!

## మీ రేడియోకు తగిన శ్రేష్ఠమైన బ్యాటరీయే "ఎవరెడి"

EVEREADY
TRADE-MARK

## రేడియో బ్యాటరీ

నేషనల్ కార్బన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

NCC 153


ష్యల్ని అమాంతం నిలబెట్టేయగల ధైర్యం బలం వున్నాయి. అందరి భోజనాలు అయ్యాయి మొదట అనుకున్నట్టు అల్లుడు వీధివరండా లోనూ, మామగారు పెరటివరండా లోనూ పక్క వేసుకున్నారు. క్రమంగా సద్దు మణిగింది. రాత్రి పెరిగింది. ఇంట్లో వాళ్లందరికీ బాగా కునుకుపట్టింది. అటు అల్లుడూ యిటు మామా కొంతసేపటివరకూ మేలుకుందామని ప్రయత్నించారు. కాని నిద్రా దేవతని గెలవడమంటే మాటలా! అది ఒక్క లక్ష్మణ మూర్తికే చెల్లింది. అతనికైనా పధ్నాలుగేళ్ల వనవాసమప్పుడే. పట్నంలోకి తిరిగి రాగానే తిరిగీ పట్టుకుంది అలంటిది కోడలు మ్య గారూం అల్లుడూ అనగా ఏమాత్రం. ఇద్దరికీ నిద్దర పట్టేసింది.

ఆపరణలో ఏదో గభీమని గంతి నట్టు చప్పుడయింది. చటుక్కున అటున్న మామగారికీ యిటున్న అల్లుడికీ ఒకేసారి తెలివొచ్చింది. ఇద్దరూ లేచి కూర్చున్నారు. ఇంటికి ఎడమప్రక్కనున్న మొక్కల్లో ఏదో గలగలా శబ్దమయినట్టు అల్లుడికి తోచింది. దొంగే అని అల్లుడు నిశ్చయం చేసుకున్నాడు. క్రమంగా ఆ శబ్దం కదులుతూన్నట్టయింది.

సరే యింకేం! దొంగాడిపని పట్టించేద్దామనుకున్నాడు. మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ పిల్లిలా గోడవారంట పెరటివైపు బయల్దేరాడు. అటున్న మామగారికీ వినిపించింది యీ గలగల శబ్దం. అయితే ఆయనకు కుడిప్రక్కనుంచి వినిపించింది. ఆయనా అదే నిశ్చయించుకున్నాడు - దొంగ యింట్లో దిగేడని! మెల్లగా ఆయనా మంచం దిగాడు. ఈయన కుడిప్రక్క నుంచి నడకసాగించాడు.

ఎడమప్రక్కనుంచి పెరట్లోకి వస్తూన్న అల్లుడికి కుడిప్రక్కనున్న గోడవారనుంచి వస్తూన్న మామ గారు లీలగా కనుపించాడు.

నా చిత్రంలో తప్పులు పట్టుకోండి! —— క. యస్. శర్మ (9), హైదరాబాద్.



[upside down:] భావం: ఈ మూడూ లేకపోతే బ్రతుకు అల్లకల్లోలం.

నా గడియారానికి ముల్లు లేవు. నా నిచ్చెనకు మెట్లు లేవు. నా జోకర్కి ముక్కు లేదు.

# కోకిలా!

కోకిలా పాడుమా!
వీనుల విందుగా
సొంపగు పాటలా
ఇంపుగ పాడుమా
ఆకుల చాటుగా
రెమ్మల మాటుగా
కమ్మని పాటలా
కోకిలా పాడుమా!
నీగొంతు వినిపించు
సరిగమ పదనిసలు
నీపాటలో మెదులు
త్యాగరాజ కృతులు.

నీపాటలో దొరలు
రతనాల ముత్యాలు,
తాన్సేను పాడిన
అమర గానాలు.

నీపాట కదిలించు
సకల ప్రాణులను
నీపాట కరగించు
చరాచరము ను.

నీపాటా నావీణా
మేళవించీ
తీయని రాగము
ఆలాపించీ
కమ్మని పాటలు
పాడుదమా
ఎల్లరకూ విని
పించుదమా.

—యడవల్లి నరసింహారావు (14) సం॥ లు.

# మల్లయుద్ధం

"భేష్! దొంగాడు కన్నం త్రవ్వడానికే చూస్తున్నాడు. మామగారికి తెలివొచ్చినట్టులేదు ఈమాత్రం దానికి ఆయన్ని లేపడమెందుకు - నేనే వాడిపని పట్టించేస్తాను" అనుకున్నాడు.

మామగారికీ యిదే ఆలోచన తట్టింది. "అల్లుడు లేచినట్టులేదే" అయినా అతగాణ్ణి లేపడమెందుకు. ఎప్పుడూ తన్నొద్దున్న అందరితోనూ గొప్పలు చెప్పుకుంటాడు. కాకపోయినా యీ కాస్తపని నేను చెయ్యలేనా" అనుకున్నాడు.

ఇలా అనుకుంటూ అతనూ రెండడుగులు వేశాడో లేదో గభీమని ఎవరో మీదపడి అతని నడుం పట్టుకున్నారు. చుట్టూ కటిక చీకటి. ఒకరి మొహం మొకరికి కనిపించ లేదు. ఆ మీదపడ్డ మనిషి తన అల్లుడే అని మామగారికి తెలీదు. తన చేతికిచిక్కిన మనిషి మామగారే అని అల్లుడికీ తెలీదు. తన మీదపడి పట్టుకున్నవాడే దొంగ అని మామగారు అనుకున్నాడు.

వెంటనే చేతులుజాడించి ఆచి పెట్టి అల్లుడి నడ్డిమీద ఒక్క చరుపు చరిచాడు. ఆ దెబ్బతో అల్లుడికి ఒళ్లు కాలెక్కిపోయింది. కోపం రెండింతలయింది. "దొంగ వెధవ! ఎంత గట్టిగా కొట్టేడు. కానీ చెప్తాను" అని మనసులోనే అనుకొని ఓ చేత్తో నడుం పట్టువొదలకుండానే రెండో చేత్తో అంతకు రెండింతల బలంతో మామగారి నడుంమీద ఛెళ్లున చరిచాడు.

మామగారికి ప్రాణాలు పోయినంత పనయింది. కాని మొండి బలం తెచ్చుకుని నోరు మెదపకుండానే అల్లుడి నడ్డిమీద తిరిగీ ఒక్క వీశెగుద్దు వేశాడు. అల్లుడుమాత్రం వూరుకుంటాడా? తిరిగీ ఓ అణుపు అణిచాడు. అక్కడితో యిద్దరూ ఒళ్లుమరిచి గుభీమంటే గుభీమని ఒకరివీపుమీద ఒకరు గుద్దుకో సాగేరు. ఈ ధ్వని అంతకంతకూ పెద్దదై యింట్లోవాళ్ళకూ యిరుగుపొరుగువాళ్ళ కందరికీ తెలివొచ్చేసింది. అందరూ ఏమిటంటే ఏమిటని దీపాలుపట్టుకుని పరిగెత్తుకొచ్చారు. అల్లుడూ మామా యింకా తన్నుకుంటూనే వున్నారు.

"అయ్యో! ఇదేమిటీ యీ దురన్యాయం! అల్లుడు మామా తన్నుకుంటున్నారు!" అని అంతా గోలెత్తారు.

"దొంగ కాదూ!" అంటూ తెల్లబోయాడు కోదండయ్య.

"అయ్యో! మీరా! దొంగాడనుకునే యింతసేపూ మల్లయుద్ధం చేశాను. క్షమించండి" అంటూ మామగారి కాళ్లమీద పడ్డాడు అల్లుడు.

"అయ్యో! ఎంతపనయింది! యిద్దరిఒళ్ళూ హూనమయింది" అంటూ బుగ్గలు నొక్కుకుంది కోదండయ్యగారి [illegible]

ఊ[illegible] యీ కథవిన్న ఆ వూరి జమీందారుగారు అల్లుడూ మామలకు చెరో నూటపదహార్లూ, పట్టుబట్టలూ కట్నంగా పంపించారు. ★